

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా మనోజ్

బెల్లంపల్లి, జూలై23 (ఆంధ్రజ్యోతి): బె ల్లం పల్లి రెవెన్యూ డివిజన్ సబ్‌కలెక్టర్‌గా మ నో జ్‌ను నియమిస్తూ బుధవారం సీఎస్ రా మ కృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. బెల్లంపల్లి రెవె న్యూ డివిజన్‌గా ఏర్పడిన తరువాత ఐఏఎస్ క్యాడర్ అధికారిగా గతంలో రాహుల్‌రాజ్ వి ధులు నిర్వహించగా ఆ తరువాత ఆర్డీవో స్థాయి అధికారులు విధులు నిర్వ హించారు. ప్రస్తుతం ప్రభుత్వం మళ్లీ ఐఏఎస్ క్యాడర్ అధికారి అయిన మనోజ్‌ను సబ్ కలెక్టర్‌గా నియమించింది.

## గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

మంచిర్యాలక్రైం, జూలై23 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో గ్రంథాలయ పీరియడ్‌ను స మర్థవంతంగా వినియోగించుకోవాలని డీఈ వో యాదయ్య అన్నారు. విద్యార్థులకు సం పూర్ణ వికాసానికి నైపుణ్యాలు పెంపొందించ డానికి గ్రంథాలయాలు అద్భుతమైన సాధ నమన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాలను బలోపేతం చేయడంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రానున్న రోజు ల్లో కూడ ఇదే స్ఫూర్తి కనబరిచి విద్యార్థుల అధ్యాపన ఫలితాల సాధనలో కృషి చేయాల న్నారు. క్వాలిటీ కోఆర్డినే టర్ సత్యనారాయ ణ మూర్తి, రిసోర్స్ పర్సనల్‌గా వ్యవహరి స్తున్న బుచ్చన్న, రమేశ్ పాల్గొన్నారు.

## ఐటీఐలో దరఖాస్తు చేసుకోండి

జన్నారం, జూలై23 (ఆంధ్రజ్యోతి): మం డ ల కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో ఉన్న (ఏటీసీ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో దర ఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాములు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కోపా కం ప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ 48 సీట్లు, రడెస్ మేకింగ్ 20, వెల్డర్ 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిజ ధ్రువ ప త్రాలతో ఆన్‌లైన్‌ద్వారా ఈనెల 31లోపు దర ఖాస్తు చేసుకోవాలన్నారు.

# ఎడతెరపిలేని వర్షం



- పొంగిన వాగులు, వంకలు
- భయం గుప్పిట్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు
- సింగరేణి ఓసీల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం
- ఎల్లంపల్లికి పెరుగుతున్న నీటి మట్టం

మంచిర్యాల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళవారం సాయంత్రం నుంచి ఎడతెరపి లేకుం డా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొరలుతున్నాయి. గోదావరి, ప్రాణహిత నదు ల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో నదుల పరి వాహక ప్రాంతాల ప్రజలు ఒకింత భయాందోళనకు గురవుతున్నారు.

**జిల్లాలో భారీ వర్షం..**

గత రెండు రోజులుగా జిల్లాలో ఎడ తెరపి లేకుండా భారీ వర్షం కురుస్తోం ది. గడిచిన 24 గంటల వ్యవధిలో జిల్లాలోని కన్నెపల్లి మండలం జన్కాపూర్‌లో 40.5 మిల్లీ మీటర్లు, వేమనపల్లి మండలం నీల్వాయిలో 39.5, కోటపల్లి మండలం దేవులవాడలో 30.5, కన్నెపల్లి మండల కేంద్రంలో 24.8 మి.మీ, నెన్నెల మండలంలో 18.5 మి.మీ, బెల్లం పల్లి మండలంలో 17.5, భీమిని మండలంలో 17.0, కాసిపేట మండలం కొండాపూర్‌లో 16.5, జైపూర్, తాండూరు మండలాల్లో 12.8, మందమర్రి మండలం అందుగుల పేటగలో 11.3 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు..**

జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. వరద ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూ చించారు. జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉండి, అవసరమైన సేవలు అందజేస్తుందని తెలిపారు. సహాయం కోసం ప్రజలు 08736-250501 నంబర్‌లో సంప్రదిస్తే తక్షణమే స్పందించనున్నట్లు తెలిపారు.

**ఓసీపీల్లో ఉత్పత్తికి ఆటంకం...**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కా రణంగా జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లం పల్లి సింగరేణి..

(మిగతా 7లో)







రఘుగూడలో పొలంలోంచి వర్షపు నీరును తొలగిస్తున్న రైతు..శ్రీరాంపూర్ ఓసీపీ బయట నిలిపి ఉంచిన లారీలు..దండేపల్లి శివారులో నీటమునిగిన వరినారుమరుడు

నిలిచిన ఈ- సేవలు నాలుగు నెలలుగా జీతాలు లేక ఆపరేటర్ల పస్తులు 7
ఉన్నత చదువుకు విద్యాలక్ష్మి 6

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ కుమార్ దీపక్



ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో సీజ నల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కుమార్ దీ ప క్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సం దర్శిం చారు. వార్డులు, ల్యాబ్, రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వైద్య సేవలు, రిజిష్టర్‌లను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రు లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య అందించాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాల కోసం అందించిన ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామన్నారు. బెల్లంపల్లి, చెన్నూరులో వంద పడకలు, లక్సెట్టిపేలో 30 పడకల ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. జిల్లా లో మలేరియా కేసులు లేవన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు లో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి త్వరగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిశ్చంద్రరెడ్డి, ఆర్‌ఎంవోలు భీష్మ, శ్రీధర్, వైద్యులు, అధికారులు ఉన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### మంత్రి వివేక్‌వెంకటస్వామి

### చెన్నూర్ నియోజకవర్గంలో 2వేలకుపైగా రేషన్‌కార్డుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి

మందమర్రిటౌన్/రూరల్ జూలై 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మహిళాసంక్షే మం, సాదికారత ఏకైక లక్ష్యంగా కోటి మం ది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ప్రణాళిక బద్ధం గా పని చేస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనులశాఖ మంత్రి జి.వివేక్ వెంకట స్వామి తెలిపారు. బుధవారం స్థానిక సా యిమిత్ర గార్డెన్‌లో నిర్వహించిన మహిళా శక్తి సంబురాలు నూతన రేషన్‌కార్డుల పం పిణీతో పాటు, కల్యాణలక్ష్మీ చెక్కుల పంపి ణీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్ర భుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వే స్తూనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందు కు నడిపిస్తున్నారన్నారు. తాము అధికారం లోకి వచ్చిన 18 నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామలన్నింటిని క్రమక్రమంగా నెరవేరు స్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ని యోజకవర్గంలో 2 వేలకుపైగా కొత్త రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. 2వేల కోట్లతో మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం చేపట్టామన్నారు. మందమర్రిలో స్వ యం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ నిర్వహణకు కృషి చేస్తామన్నారు. అ నంతరం 16 మందికి షాదిముబారక్ చె క్కులతో పాటు మహిళ సంఘాలకు 17.21 కోట్ల వడ్డీలేని రుణం చెక్కులను అందజే శారు. అంతకు ముందు మహిళలు బోనా లతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. క లెక్టర్ కుమార్ దీపక్‌తో పాటు జిల్లా అ ద నపు కలెక్టర్ చంద్రయ్య, డీసీఎస్‌వో భ ద్ర య్య, పీడీ డీఆర్ డీఏ కిషన్, తహసీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజ లింగు, క్యాతన్‌పల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్, జైపూర్ తహసీల్దార్ వనజారెడ్డి, ఇతర అధి కారులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు చేసిన మంత్రి**

**చెన్నూరు** : చెన్నూరు పట్టణంలోని గడి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో బుధవారం రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి మొ క్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆల య కమిటీ సభ్యులు మంత్రిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొండలను మాయం చేస్తున్న అధికార పార్టీ నాయకులు

- మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు
- 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రదర్శిస్తూ విమర్శలు



'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాన్ని చూపుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పేరిట మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు గుట్టలు మాయం చేస్తున్నారని మాజీ ఎమ్మె ల్యే నడిపెల్లి దివాకర్‌రావు విమర్శించారు. దండేపల్లి మండల కేంద్రంలో బు ధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన 'ఆంధ్రజ్యోతి' లో ఈ నెల 21న ప్రచురితమైన 'కరుగుతున్న గుట్ట' శీర్షికన ప్రచురిత మైన కథనాన్ని ప్రదర్శిస్తూ విమర్శనాస్త్రాలు గుప్పించారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్ గ్రామంలో గుట్టను తవ్వడంతోపాటు అందుగులపేట శివారులో రెండు మీటర్ల లోతు వరకు అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తవ్వ తున్నా రని ఆరోపించారు. మట్టి తీయాలంటే టెండర్లు పిలిస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందన్నారు. దానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టి తవ్వకాలు జరుపుతూ రూ. 5వేలకు ట్రిప్పు చొప్పున విక్రయిస్తూ తమ జేబులు నింపుకొంటున్నారని విమర్శించారు. ఇంత జరుగుతున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, అక్రమా ర్కులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామన్నారు. భవిష్య త్తులో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమార్కులకు త గిన బుద్ధి చెప్తామని, చూసీ చూడనట్లు వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయించి తీరుతామని అన్నారు.

## ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్

### పదో తరగతి విద్యార్థులకు స్కూల్ కిట్లు అందజేసిన రఘునాథ్

దండేపల్లి జూలై 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థానంలో నిలువాలని, ఆదిశగా విద్యార్థులు కృషి చేయాలని వెర బెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రఘునాథ్ వెరబెల్లి కోరారు. మండలంలోని వెల్గనూర్, గుడిరేవు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదవుకుంటున్న విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ కిట్లు, బ్యాగులు, నోట్ బుక్‌ల ను బుధవారం అందించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష కా ర్యదర్శు బందెల రవిగౌడ్, పత్తిపాక సంతోష్, గూడెం పీఏసీఎస్ ఛైర్మన్ బె దుడ సురేష్, నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

లక్సెట్టిపేట, జులై 23(ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట మండలంలోని చందా రం, దౌడేపల్లి గ్రామాల్లో లబ్దిదారులు నిర్మాణం చేసుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను మండల అభివృద్ధి అధికారిణి సరోజ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రొసిడింగ్ అం దుకున్న లబ్ధిదారులు ఈనెల 31లోగా గ్రౌండింగ్ పనులు మొదలు పెట్టా లన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం పనులు మొదలు పెట్టని లబ్ధిదారుల జాబితాను తయారు చేసి అందజేయాలని పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు. ఇప్పటి వరకు దౌడేపల్లిలో మొత్తం 30ఇళ్లు మంజూరు కాగా అందులో సుమారు 24మంది లబ్ధిదారులు పనులు మొదలు పెట్టారని, చందారం గ్రామంలో 34 ఇళ్లకు 24ఇళ్లు నిర్మాణం మొదలు అయ్యాయ న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శులు సుజా త, శ్రీలత హెల్త్ సెంటర్ నిర్వహకులు అక్షయ, గఫూర్ ఉన్నారు.

## ఉద్యోగుల క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలి

శ్రీరాంపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : పాతబడిపోయిన ఉద్యోగుల క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పా రపు సారయ్య, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు వి. అనిల్ రెడ్డి, ఏరియా కార్యదర్శి పొ నగంటి అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన క్వార్టర్లు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నీళ్ల కారుతూ కార్మిక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. యాజమాన్యం స్పందించి మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

నస్పూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు అందుబాటులో ఉం టూ వైద్యులు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యా ధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, వ్యాక్సినేషన్, ఇతర రికార్డులు, మందులు, ఓపీ రికార్డులు పరిశీలించారు. అనంతరం అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నా రు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఖచ్చితంగా సమయ పాలన పాటిం చాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు చేసిన నర్సింగ్ ఆఫీసర్లను, ఆరోగ్య కార్యకర్తలను డీఎంహెచ్‌వో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వెంకట్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా అందించాలి



జైపూర్‌లో ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్

జైపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా బస్తా లను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి చత్రు నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎరు వుల దుకాణాలను తనిఖీ చేశారు. యూరియా, ఎరువులు, రెయిన్ కవర్లు అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్టాక్ బోర్డును షాపుల ముందు ప్రదర్శించాలన్నారు.

అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఉదయం 8 గంటలకే కార్యాలయం తెరవాలన్నారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయాధికారి మార్క్ గ్లాడ్‌స్టన్ ఉన్నారు.

**చెన్నూరు:** రైతులకు అవసరమైన ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలుంటాయని జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్ పేర్కొన్నారు. బుధవారం చెన్నూరు పట్టణంతో పాటు మండలంలోని ఎరువుల, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా సందర్శిం చారు. రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి దుకా ణం ముందు స్టాకు బోర్డు ఖచ్చి తంగా ఏర్పాటు చేయాలని, కొన్న వారికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. అనంతరం స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాల యంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఏ బానోత్ ప్రసాద్, ఏవో యామిని, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల క్రైం, జూలై 23 (ఆంధ్ర జ్యోతి): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉ పాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బుధ వారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సం ఘం నాయకులు పొడేటి సంజీవ్ మాట్లా డుతూ ప్రభుత్వం వెంటనే బదీలను, పదో న్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని పీఆర్ సీని ప్రకటించాలని పెండింగ్ డీఏలను వెం టనే చెల్లించాలని సీపీఎస్ రద్దు చేసి ఓపీ ఎస్‌ను అమలు చేయాలని 317జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరిని వారి వారి సొంత జిల్లాకు పంపించాలని పాత పెన్షన్ విధానాన్ని ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాం ట్ విడుదల చేయాలని కోరారు. నాయ కులు కిరణ్ కుమార్, విష్ణువర్ధన్, రంజిత్, గోపి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ కోట్నాక తిరుపతి



రేషన్‌కార్డు పత్రాలను అందజేస్తున్న ఛైర్మన్, నాయకులు, అధికారులు

దండేపల్లి జూలై 23 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి కాం గ్రెస్ పాటుపడుతోందని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవ లప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండల పరిషత్ కార్యలయ ఆవరణలో బుధవారం మండలంలోని ఆయా గ్రామాలోని నూతనంగా మంజూరైన రేష న్ కార్డులను లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకు లు, అధికారులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఆయన మా ట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో నూతన రేషన్ కార్డు లు మంజూరు చేయాలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వదే న్నారు. కార్యక్రమంలో లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, తహసీల్దార్ రోహిత్‌దేశ్‌పాండే, ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, ఆర్‌జీపీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**లక్సెట్టిపేట:** లక్సెట్టిపేట మండలంలోని చందారం గ్రామంలో బుధవారం కొత్త రేషన్‌కార్డులను లబ్ధిదారులకు తహసీల్దార్ దిలీప్ కుమార్ అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి తప్పకుండా రేషన్ కార్డు ఇస్తామన్నారు. గ్రామంలో సుమారు 200మందికి నూతనంగా రేషన్‌కార్డులు మంజూరు అయ్యాయి. ఈకార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి పూర్ణ చందర్‌రావు, నాయకులు రవీందర్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

**నస్పూర్ :** నస్పూర్ మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపి ణీ కార్యక్రమాన్ని బుధవారం తహసీల్దార్ సంతోష్ కుమార్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా 40 కొత్త కార్డులు అందించారు. కొత్తరేషన్ కార్డుల-2777. సభ్యుల పేర్ల చేర్పులు -2806 కార్డులు పంపిణీ చేయనున్నారు. మండలంలోని 17 రేషన్ దుకాణాల వద్ద కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ గురువారం నుంచి ఉంటుం దని తహసీల్దార్ సంతోష్ కుమార్ తెలిపారు. ఇందు కోసం ప్రత్యే కంగా సిబ్బందిని నియమించి పంపిణీ చేస్తామన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

పెంచికలపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పని చేయాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యకర్తలతో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కార్యకర్త నుంచి ఎన్నికల్లో వార్డు సభ్యుల నుంచి మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ వరకు గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ మండల కేంద్రం లోని రైతు వేదికలో 33 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. వర్షాలకు నియోజకవర్గంలో ఎక్కడ సమస్య తలెత్తినా సమచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హరీష్‌బాడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఏవో మనీషా, రాజేశ్వర్, సత్యనారాయణ, నాగేష్, గణపతి, పురుషో త్తం, భుజంగరావు, శోభన్, శ్రీకాంత్, హరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాయిసెంటర్లను బలోపేతం చేస్తాం



సోయం బాపురావును సన్మానిస్తున్న నాయకులు

జైనూర్, జూలై 23: (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాయిసెంటర్ల వ్యవస్థను బలో పేతం చేసేందుకు తన వంతు ప్రత్యేక కృషి చేస్తామని మాజీ ఎంపీ సోయం బాపూరావ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో ఈ నెల 27న చేపట్టే ప్రమాణ స్వీకారోత్సవానికి విద్యావంతులు, ఉద్యోగ ఉపాధ్యాయం సంఘాల నాయకులు, ఆదివాసులు, అభిమానులు, విద్యావంతులు వివిధ సంఘాల నాయకులు వేలాదిగా తరలి రావాలని కోరారు. ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి సీతక్క, ఆదివాసీ సంఘం జాతీయ నాయకులు, ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ, ఆదివాసీ నాయకులు మాజీ ఎంపీ సోయం బాపూరావ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, కాంగెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, సినీయర్ నాయకులు మేస్రాం అంబాజీ, గేడాం గోపిచంద్, కోట్నాక దౌలత్‌రావ్, కనక గంగారాం, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ , తుమ్రం కోటేష్, షేక్ రహీం, వసీం, షేక్ అబ్బు, మేస్రాం భూపతి, సుద్దాల ఆనంద్, పెందుర్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

ఆసిఫాబాద్, జూలై 23(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసంది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, బీసీ యువ జన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలను మూసి వేయించారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, సాయికుమార్, టీకానంద్, ప్రణయ్, సతీష్, హరిశ్చంద్రప్రసాద్, అయ్యూబ్‌ఖాన్, అమీర్, సమీర్, నితీస్ తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్/రెబ్బెన, (ఆంధ్రజ్యోతి):** వామపక్షాల విద్యార్థి సంఘాల నాయకులిచ్చిన పిలుపు మేరకు పట్టణంలో విద్యా సంస్థలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సాయికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువుకు విద్యాలక్ష్మి

● ఎలాంటి హామీ లేకుండానే విద్యార్థులకు బ్యాంకు రుణాలు




బెజ్జూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్య చదవాలన్న ఆసక్తి ఉండి ఆర్థిక స్థోమత లేని కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం విద్యాలక్ష్మి' పథకం అండగా నిలుస్తోంది. విద్యార్థుల ఆర్థిక కష్టాలు తీర్చాలన్న ఉద్దేశంతో కేంద్ర వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎలాంటి హామీ పత్రం అవసరం లేకుండానే బ్యాంకుల నుంచి రుణాలు పొందే వెసులుబాటు కల్పిస్తున్నారు.

### బ్యాంకులకు వెళ్లకుండానే..

చదువుకోవడానికి అయ్యే రుణం కోసం అభ్యర్థి బ్యాంకుల చుట్టూ తిరగకుండా దరఖాస్తు చేసిన పదిహేను రోజుల్లోనే తక్కువ వడ్డీతో మంజూరవ్వడం 'పీఎం విద్యాలక్ష్మి' ప్రత్యేకత. రుణం అవసరమైన విద్యార్థి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. మంజూరు చేసే రుణంలో చదువుకయ్యే ఖర్చులు మాత్రమే కాకుండా ట్యూషన్ ఫీజు, వసతి, రవాణా ఖర్చులన్నింటిని కలుపుతారు. దరఖాస్తు ఫీజు, ప్రాసెసింగ్ చార్జీలు ఉండవు.

### ఇవి నిబంధనలు..

విద్యార్థి కుటుంబ వార్షికాదాయం రూ.4లక్షల లోపు ఉండాలి. ఒక్క విద్యార్థి ఒక్క దరఖాస్తు మాత్రమే పంపాలి. దరఖాస్తు స్థితి విద్యాలక్ష్మి పోర్టల్‌లో బ్యాంకు అప్డేట్ చేస్తుంది. రుణం మంజూరైంది లేనిది పదిహేను రోజుల్లో తేలిపోతుంది. అవసరమైన ధ్రువ పత్రాలు లేకపోతే దరఖాస్తును ఆన్‌హోల్డ్‌లో పెడతారు. పోర్టల్‌లోని డాష్‌బోర్డులో చూసి విద్యార్థి ఈ విషయం తెలుసుకోవచ్చు.

### అవసరమయ్యే పత్రాలు..

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మెమోలు, చివరి సారిగా చదివిన కోర్సుకు సంబంధించిన ఉత్తీర్ణతా పత్రం, చేరబోయే కోర్సుకు చెందిన అడ్మిషన్ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రుణానికి దరఖాస్తు చేయడం కోసం ఏడాది ముందు చదివిన కోర్సు పాసైతే చాలు. మార్కులు, పర్సెంటేజీలతో అవసరం లేదు. విద్యార్థులు తమ అవసరం బట్టి దరఖాస్తు చేసుకోవచ్చు. గడువు తేదీ అంటు ఏమీ ఉండదు.

### ఈ కోర్సులకు రుణాలు..

ఇంజినీరింగ్, టెక్నికల్, వృత్తి సంబంధమైన, ఎంబీబీఎస్, ఆర్కిటెక్చర్, లా, చార్టర్డ్ అకౌంటెన్సీ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు, అండర్ గ్రాడ్యుయేట్ చదివే విద్యార్థులకు, విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే వారికి రుణాలు మంజూరవుతాయి. రుణాలు మూడు రకాలుగా విభజించారు. రూ.4లక్షల లోపు, రూ.4లక్షల నుంచి 7.5లక్షల వరకు, రూ.7.5లోల పైన ఉన్నాయి.

### దరఖాస్తు విధానం ఇలా..

ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.విద్యాలక్ష్మి.కో.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి పేరు, మొబైల్ నంబరు, ఈ మెయిల్ ఐడీ, చిరునామా తదితర వివరాలను రిజిస్టర్ చేసుకోవాలి. తర్వాత కామన్ ఎడ్యుకేషన్ లోన్ అప్లికేషన్ ఫాం(సీఈఎల్ఏఎఫ్)ను పూర్తి చేయాలి. అవసరమైన ధ్రువ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.




## గొడవ ఆపేందుకు వెళ్లి వృద్ధురాలు మృత్యువాత

జన్నారం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఇరువర్గాల కొట్లాటను ఆపేందుకు వెళ్లిన వృద్ధురాలు మృత్యువాతపడ్డ సంఘటన మండలంలోని లింగయ్యపల్లిలో చోటు చేసుకుంది. లింగయ్యపల్లి గ్రామానికి చెందిన గొట్ల గంగయ్య, అయ్యోర్ సత్తయ్య, అయ్యోర్ చంద్రమౌళి ఇరువురి ఇళ్ల మధ్య ఉన్న ప్రహరీ విషయంలో మంగళవారం గొడవ జరిగింది. ఒక్కసారిగా గొట్ల గంగయ్య చిన్నకొడుకు గొట్ల తిరుపతిలు, అయ్యోర్ చంద్రమౌళి, సత్తయ్య రాత్రి సమయంలో ఇరువర్గాలు కర్రలతో దాడులు చేసుకున్నారు. వారిని ఆపేందుకు గొట్ల బుచ్చమ్మ(61) వెళ్లగా ఆమెను అక్కడి నుంచి వారు తోసివేశారు. అక్కడే ఉన్న మోరిలో వృద్ధురాలు పడిపోయింది. కానీ ఎవరు గమనించలేదు. బుధవారం ఉదయం మోరిలో చనిపోయి ఉండటాన్ని గుర్తించారు. ఆమె చావుకు కారణం అయ్యోర్ సత్తయ్య, చంద్ర మౌళిలనే అని గొట్ల గంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అనూష తెలిపారు.

## భోజనంలో మెనూ పాటించాలి

వాంకిడి, జూలై 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంటలని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వంటకు ఉపయోగించే సరుకులు, వంట గది, కూరగాయలు పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రత్యేకా ధికారి మీనా ఉన్నారు.

# అధికారులు పాఠశాలలను సందర్శించాలి




మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి రోజు ఒక పాఠశాలలను సందర్శించి విద్యార్థు లు ఎదుర్కొంటున్న సమస్యలను పర్కిరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసితో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో, ఎంపీవోలు, కార్యదర్శులుతో సమావేశం నిర్వహించారు. వసతి గృహాల సందర్శన, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం, వన మహోత్సవం, ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ్ పథకం కింద ఇండ్ల లబ్ధిదారుల ధ్రువపత్రాల సర్వే, ప్రధాన మంత్రిజన్‌మన్ పథకం, పీవీటీజీలకు ఇళ్ల మంజూరు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, పారిశుద్య నిర్వ హణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లోని ప్రభుత్వ విద్యా సంస్థలకు అధి కారులు తమకు కేటాయిం చిన పాఠశాలల్లో ప్రతి రోజు ఒక పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పర్కిరించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డీఎల్‌పీవో ఉమర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

### మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డులు, రిజిస్టర్లు, మందుల నిలువలను పరిశీలించి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. అవసరమైన మందుల నిలువలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్య సిబ్బంది విధులలో సమయ పాలన పాటించాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. గర్భిణీలను ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించానలి, ఔషధాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో సీతారాం, వైద్య సిబ్బంది ఉన్నారు.

## మహిళలకు నాణ్యమైన సేవలు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి: మహిళలకు ఆర్టీసీ ద్వారా నాణ్యమై రవాణా సేవలు అందుతున్నాయని జిల్లా రవాణా శాఖాధికారి రాంచందర్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో 200 కోట్ల మహిళలు పథకాన్ని ఉపయోగించుకున్న నేపథ్యంలో జిల్లా కేంద్రలోని బస్టాండ్‌లో బుధవారం డిపో మేనేజర్ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాలక్ష్మి పథకం పేద మధ్య తరగతి మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్‌రావు, అధ్యాపకులు జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మంచిర్యాలక్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం గాంధీనగర్‌కు చెందిన కుడుదుల లక్ష్మణ్(62) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎఎస్ఐ దివాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్‌కు చెందిన లక్ష్మణ్ ఈ నెల 20న చెన్నూర్ నుంచి మంచిర్యాలకు వస్తుండగా అతని అల్లుడు శ్రీకాంత్‌లు ద్విచక్రవాహనంపై వస్తుండగా గుర్తు తెలియని కారు ఢీకొనడంతో ఇద్దరు కిందపడ్డారు. ఈఘటనలో ఇరువురి కాళ్లు విరగగా మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎఎస్ఐ తెలిపారు. కుమారుడు రాజేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

## విద్యుదాఘాతంతో మహిళ..

మంచిర్యాలక్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం రాంనగర్‌కు చెందిన నాతర్ల పోసవ్వ విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎఎస్ఐ వెంకన్నగౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌కు చెందిన పోసవ్వ గత ఏడు నెలలుగా రాంనగర్‌లో అద్దెకు ఉంటుంది. బుధవారం బట్టలు ఆరవేసేందుకు దండెం కోసం వినియోగం లేని విద్యుత్‌వైర్‌ను కట్టర్‌తో కత్తెరించి దండేకట్టేందుకు యత్నించింది. దానికి విద్యుత్ కనెక్షన్ ఉండడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. జయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## హీరాపూర్‌లో ఎల్‌ఈడీ లైట్లు ప్రారంభం

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హీరాపూర్ గ్రామంలో బుధవారం ఎంపీ నిధులతో చేపట్టిన ఎల్ఈడీ విద్యుత్ దీపాలను వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హీరాపూర్ గ్రామంలో పర్యటించినపుడు గ్రామంలో వీధి దీపాలు లేక రాత్రివేళలో ఇబ్బందులకు గురవుతున్నట్లు తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. దీంతో ఎంపీ గేడం నగేష్‌తో మాట్లాడి ఎంపీ నిధులతో ఎల్ఈడీ విద్యుత్ దీపాలు ప్రారం భించామని చెప్పారు. జిల్లా కేంద్రంలో రూ. 40 లక్షలతో త్వరలోనే ఎల్ఈడీ విద్యుత్ దీపా లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దీపక్‌రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ కాంతిలాల్ పాటిల్

ఆసిఫాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీ వర్ష సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లో లెవల్ బ్రిడ్జిలను దాటే ప్రయత్నం చేయరాదన్నారు. అత్యవసరమైతే డయల్ 100 లేదా 8712670551 నంబర్‌ను సంప్రదించాలన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని అన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టులు, రహదారులపై నుంచి దాటవద్దని, జలశయాలు, చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లరాదన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంటు పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్ తాకవద్దని, గ్రామాల్లో చేపల వేటకు వెళ్లరాదని, రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, వాటర్ పాల్స్ లాంటి ప్రాంతాలను సందర్శించవద్దని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని వరద ప్రవాహాల వద్ద బందో బస్తు ఉన్న పోలీసు సిబ్బంది సూచనలు పాటించి సహకరించాలన్నారు. జిల్లాలో విపత్కర పరిస్థితులను ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసు శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డీడీఆర్ఎఫ్ బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా పాలనయంత్రాగం, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, రెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి



సీఎండీ బలరాంతో మాట్లాడుతున్న నాయకులు

శ్రీరాంపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): తక్షణమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని టీబీజీకేఎస్ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం సింగరేణి సీఎండీ ఎన్. బలరాంను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కలిసి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గడిచిన సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు ద్వారా హయ్యర్ సెంటర్‌కు రిఫరల్ చేసిన ఉద్యోగులను అన్‌ఫిట్ చేయడం లేదని, విధులకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. దీనివల్ల ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, డిస్పెన్సరీల్లో బీపీ, షుగర్ మందులు, ఇతర మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి పరిశ్రమను కాపాడుకునేందుకు నూతన బొగ్గు గనులు ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. భూగర్భ గనులు, ఉపరితల గనుల్లో అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచాలని, ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలని కోరారు. సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈశ్వర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, పుట్టమధు, కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి పాల్గొన్నారు.

## విధులకు హాజరవ్వాలి

శ్రీరాంపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగులు విధులకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్ సూచించారు. 2025 సంవత్సరంలో జనవరి నుంచి జూన్ వరకు కనీసం 50 మస్టర్లు చేయని ఉద్యోగులకు గనిపై కౌన్సెలింగ్ నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం చాలా అదృష్టమని, వచ్చిన ఉద్యోగాన్ని పోగొట్టుకోకుండా కాపాడుకోవాలని సూచించారు. ప్రతి రోజు విధులకు హాజరవుతూ, హాజరు శాతాన్ని పెంచుకొని సింగరేణి సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. కౌన్సెలింగ్‌కు 102 మంది ఉద్యోగులను పిలువగా 63 మంది గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, సంక్షేమాధికారి సంతన్, పిట్ కార్యదర్శి మారేపల్లి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పోస్టు ఇవ్వాలి




ఎస్ఓ టు జీఎం సత్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారికే స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పోస్టు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు, బెల్లంపల్లి రీజియన్ ఇన్‌చార్జి కాంపెల్లి సమ్మయ్య అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణకు వినతిపత్రం అందించగా, సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంస్థ నియమనిబంధనల ప్రకారం ఏరియా క్రీడా కోఆర్డినేటర్‌గా నియమితులయ్యే వ్యక్తి తప్పకుండా కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించి ఉండాలన్నారు. కానీ గుర్తింపు సంఘ నాయకుల ఒత్తిడితో నియామకాల్లో నిబంధనలు పాటించడం లేదన్నారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించాలంటే, ప్రతిభావంతులైన వారితో కోఆర్డినేటర్, ఈవెంట్స్ కెప్టెన్ పోస్టులు భర్తీ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకులు గరిగె స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చాట్ల అశోక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీరాంశెట్టి నరేందర్, ఏరియా కార్యదర్శి య. ప్రసాద్, రౌతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా గురువును సన్మానిస్తున్న జీఎం దేవేందర్

మందమర్రిటౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. మందమర్రిలో బుధవారం యోగా గురువు ముల్కల శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కార్మిక, కార్మికేతరుల ఆరోగ్యం కోసం సింగరేణి పాఠశాల మైదానం ఆవరణలో యోగా కేంద్రం ఏర్పాటు చేసి యోగా శిక్షణ ఇస్తున్నామన్నారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తప్పనిసరిగా ప్రజలందరు యోగా సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పీఎం శ్యాంసుందర్, అధికారులు ప్రసాద్, శంకర్, రాజలింగు పిట్ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల అమలుకు కృషి

మందమర్రిటౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలుకు ముమ్మరంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి తెలిపారు. మందమర్రిలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం దారుణమన్నారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు కోసం కృషి చేస్తామన్నారు. సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు సంబంధించి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే సీఎం దృష్టికి ఈ విషయాలను తీసుకువెళ్లామన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో సింగరేణి సంస్థ కోలుకోలేని విధంగా దెబ్బతిందన్నారు. నూతన గనుల ఏర్పాటుకు సింగరేణితో సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ఎల్లవేళలా పాటుపడుతుందని తెలిపారు.

## యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సమీకృత కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. టాస్క్ ద్వారా నిరుద్యోగులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించి ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నామన్నారు. బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో 316 మంది హాజరు కాగా 45 మంది అభ్యర్థులను వివిధ సంస్థల్లో ఉపాధి కల్పించేందుకు ఎంపిక చేశామన్నారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ మేనేజర్ సాయికుమార్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని రైసు మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులు, రైసుమిల్లర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైసుమిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా సీఎంఆర్ లక్ష్యాలను కేటాయించామని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకళ, రైసు మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతయ్య, మిల్లర్లు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలు పరిష్కరించండి

బెల్లంపల్లి, జూలై23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలువార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన బాట చేపడుతామని సీపీఐ నాయకులు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పట్టణంలోని పలు వార్డుల్లో కలుషితనీరు సరఫరా అవుతుందని ఎంతో మంది ప్రజలు నీరుతాగి అనారోగ్యాల భారినపడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో పట్టన కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యురాలు పూర్ణిమ, సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నర్సయ్య పాల్గొన్నారు.

## సాగులో ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలి

నెన్నెల, జులై 23 (ఆంధ్రజ్యోతి) : పోడుభూముల్లో సాగులో ఉన్న ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి డిమాండ్ చేశారు. జంగాల్‌పేట కొత్తగూడంలో బుధవారం నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల తరబడి సాగులో ఉన్న గిరిజనులను ఆ భూముల నుంచి వెల్లగొట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఆదివాసీలపై అటవిశాఖ వారి దాడులను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేశారు. నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం నాయకులు నాయిని చిలుకయ్య, చంద్రయ్య, నాగేష్, మధునయ్య, సమ్మక్క, మదునక్క పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల సంబురాలు



ఆర్టీసీ డిపో వద్ద సంబురాలు చేస్తున్న కాంగ్రెస్ మహిళా సభ్యులు

మంచిర్యాలక్రైం, జూలై23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మహాలక్ష్మీ పథకం ద్వారా ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు వినియోగించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఆధ్వర్యంలో మహిళలు సంబురాలు జరుపుకున్నారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ మహిళ నాయకురాళ్లు స్వీట్ల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, నాయకురాళ్లు పెంట రజిత, మామిడిశెట్టి వసుంధర, తాజా మాజీ మహిళ నాయకురాళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎంకు నివాళి

తాండూర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు బుధవారం తాండూర్ మండల కేంద్రంలో సీపీఎం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. సీపీఐ పార్టీ నుంచి సీపీఎం పార్టీగా విడిపోయినప్పుడు సీపీఎం పార్టీ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, సీఎంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దాగం రాజారాం, నాయకులు రాజ, రమణరావు, రాజేశం, వరలక్ష్మీ, కమల, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన ఈ-సేవలు

- నాలుగు నెలలుగా జీతాలు లేక ఆపరేటర్ల పస్తులు
- సమస్యలు పరిష్కరించాలని సమ్మెబాట పట్టిన ఈ పంచాయతీ ఆపరేటర్లు

బెల్లంపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పాలనలో పార దర్శకత, జవాబుదారీతనంతో పాటు సేవల్లో వేగాన్ని పెంచాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పంచా యతీ ఆపరేటర్లను గ్రామంలో నియమించింది. గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహించడానికి అవసరానికి అనుగుణంగా పంచాయతీ ఆపరేటర్లను 2014లో ప్రభుత్వం నియమించింది. ఈ పంచాయతీ ఆపరేటర్లు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎన్నో రకాల సేవలను అందిస్తున్నారు. అయితే వారికి నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్ పరిష్కరించడం లేదని జిల్లా వ్యాప్తంగా ఈ పంచాయతీ ఆపరేటర్లు సమ్మెబాట పట్టారు. దీంతో ఆయా గ్రామపంచాయతీల్లో సేవలు నిలిచిపోయాయి.



జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు

### జిల్లా వ్యాప్తంగా నిలిచిన సేవలు..

జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో ఆయా గ్రామాల పరిధిలో మొత్తం 33 మంది ఈ పంచాయతీ ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ-ఆపరేటర్లు గ్రామ పంచాయతీకి సంబంధించిన పబ్లిక్ సేవలు, వివిధ రకాల వివరాల నమోదు ప్రజల ఫిర్యాదులను రిజిష్టర్ చేయడం, పంచాయతీ ఆర్థికలావాదేవీలతో పాటు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుంటారు. అలాగే జనన, మరణాలకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలు ట్రేడ్ లైసెన్స్, ఇంటి పన్ను నమోదు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలతో పాటు వివిధ రకాల సేవలు అందిస్తున్నారు. తమ వేతనాలు అందించాలని ప్రభుత్వం డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ ఈ ఆపరేటర్లు సమ్మెబాట పట్టడంతో పలు సేవలన్ని నిలిచిపోయాయి.

### సమ్మె బాటలో...

ఈ పంచాయతీ ఆపరేటర్లు తమ డిమాండ్లు పరిష్కరించాలని నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి సమ్మెబాట పట్టారు. ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్లను నియమకాలు జరిగాయి. ఆపరేటర్లందరికి 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి, పరి పాలన నిధుల నుంచి వేతనాలు చెల్లించేవారు. ప్రస్తుతం పంచాయతీ నిధులు లేకపోవడం కారణంగా నాలుగు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని హెచ్‌ఆర్‌సీ పాలసీతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ లాంటివి అందించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న స్పందించడం లేదని దీంతో సమ్మెబాట పట్టారు. పదేళ్లగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించడం లేదని వేతనాలు సైతం 22,750 రావాల్సి ఉండగా 19,500 మాత్రమే తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని దీంతో ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నామన్నారు.



### జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం...

నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అన్ని రకాల సేవలను అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం పంచాయతీ ఆపరేటర్లపై చిన్నచూపు చూస్తోంది. పలుసార్లు ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదు. వేతనాలు అందించాలని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా సమ్మె బాట పట్టాం.

**అక్కెపల్లి కుమార్ స్వామి,**
**ఈ పంచాయతీ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి**



### ఉద్యోగ భద్రత కల్పించాలి...

పదేళ్లుగా ఈ పంచాయతీ ఆపరేట్లుగా విధులు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి. అదే విధంగా ప్రతి నెల వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి. హెచ్‌ఆర్ పాలసీని అమలయ్యే విధంగా ప్రభుత్వం చొరవచూపాలి. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేసి ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి.

**రాకేశ్ దావన్, ఈ-పంచాయతీ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షుడు**

## ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

బెల్లంపల్లి,జూలై 23(ఆంధ్రజ్యోతి): తాళ్లగురిజాల పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

బెల్లంపల్లి, జూలై23 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్పొరేట్ సంస్థల అధిక ఫీజులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ పిలుపు మేరకు బుధవారం బెల్లంపల్లిలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ ప్రయివేటు విద్యా సంస్థలు బంద్ పాటించాయి. పలు పాఠశాలల వద్దకు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు వెళ్లి పరిశీలించారు. బంద్‌లో భాగంగా పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు.

**జైపూర్** : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించా లని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించారు.

**చెన్నూరు** : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్ చెన్నూరు పట్టణంలో విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను విద్యార్థి సంఘాలు మూసి వేయించాయి.

**దండేపల్లి:** విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలం చెందిందని పీడీఎస్‌యు రాష్ట్ర నాయకులు పిట్టల తిరుపతి ఆరోపించారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కళాశాలలు బంద్ పాటించాయి.

## ఘనంగా ఎల్లమ్మ బోనాలు

కాసిపేట,జూలై23(ఆంధ్రజ్యోతి): సోమగూడెంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎల్లబోనాలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో మహిళలందరూ బోనమెత్తి ఎల్లగుడి వరకు డప్పు చప్పుళ్ల పూనకాలతో బయలు దేరి ప్రత్యేక పూజలు చేశారు. ఎడాదంగా ఎల్లమ్మతల్లి ప్రజలను చల్లంగా చూడాలని కోరుతూ దూపదీపనైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సోమగూడెం మాజీ సర్పంచ్ ప్రమీలగౌడ్, వెంకట లక్ష్మీ పాల్గొన్నారు.

**మందమర్రిటౌన్;** పట్టణంలోని కేకే 1 సీఎస్పీ దుర్గామాత అమ్మవారి ఆషాఢ బోనాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేకే 1 సీఎస్పీ నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా దుర్గామాత ఆలయం వరకు చేరుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో నృత్యాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు నర్సింగ్ భవానీ మాట్లాడుతూ అందరు సంతోషంగా ఉండాలని ప్రతి సంవత్సరం ఆషాఢంలో బోనాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహిళలు పాల్గొన్నారు.



సోమగూడెంలో బోనాలతో మహిళలు

## బీఆర్ఎస్ హయాంలోనే ఆసుపత్రికి శంకుస్థాపన

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడిన దివాకర్‌రావు

లక్షెట్టిపేట, జూలై 23(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలోనే లక్షెట్టిపేటలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు అన్నారు. లక్షెట్టిపేటలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రిని బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కృషితోనే ఇక్కడి ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. ఈకార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నలుమాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు అంకతి గంగాధర్, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి

చెన్నూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు, రైతులు విద్యుత్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఎస్ఈ ఉత్తమ్ ఒక ప్రకటనలో తెలిపారు. బట్టలు ఆరవేసేందుకు ఇనుప తీగలను వాడవద్దని, ప్లాస్టిక్ తీగలను వాడాలన్నారు. ఇంటి ముందు రేకులకు విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉంటుందని, విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ సరఫరా అయ్యేవైర్లను దండాలకు, రేకులకు తగలకుండా చూసుకోవాలన్నారు. రైతులు నాణ్యతలేని పంపుసెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతాయని, పంపుసెట్లకు విధిగా ఎర్త్ చేయాలన్నారు. ఏమైనా సమస్యలుంటే ఎలక్ట్రీషియన్‌తో పనులు చేయించాలన్నారు. ఎటువంటి విద్యుత్ సమస్యతలెత్తినా టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు సంప్రదించాలన్నారు.

## ఘనంగా గోరింటాకు సంబరాలు



గోరింటాకు సంబరాలు నిర్వహిస్తున్న మహిళలు

మందమర్రిటౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఎల్లందు క్లబ్‌లో బుధవారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బోనాల జాతర, గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. గోరింటాకు చేతులకు పెట్టుకున్నారు. సేవా సమితి అధ్యక్షురాలు స్వరూప రాణిదేవేందర్, మణి, కవిత, సుజాత, సుల్తానా, శ్రీలత, రాధిక పాల్గొన్నారు.

## మైలారంలో వనమహోత్సవం

నెన్నెల, జులై 23 (ఆంధ్రజ్యోతి) : అటవిశాఖ ఆధ్వర్యంలో నిల్వాయి రేంజి పరిధిలోని మైలారంలో బుధవారం వనమహోత్సవం నిర్వహించారు. కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలు, రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటాలు. నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలని ఫారెస్టు అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి నందిని, కొత్తూరు సెక్షన్ ఆఫీసర్ సతీష్, గ్రామ కార్యదర్శి వనిత, స్థానిక నాయకులు మల్లాగౌడ్, రాజాగౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు

చెన్నూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణంలో వీధి కుక్కల బెడద లేకుండా వాటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బుధవారం పట్టణంలో ఐదు వీధి కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారని, వాటిని జిల్లా కేంద్రంలోని యానిమల్ కేర్ సెంటర్‌కు తరలించామన్నారు. అక్కడ కుక్కలకు కుని ఆపరేషన్‌లు, యాంటి రేబిస్ వ్యాక్సిన్‌లు వేయించిన అనంతరం తెచ్చిన చోటకు తరలించామన్నారు. ప్రజలు కుక్కల గురించి భయపడాల్సిన అవసరం లేదని, తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## వెల్గనూర్ రహదారికి మరమ్మతులు చేపట్టాలి

దండేపల్లి జూలై 23 (ఆంధ్రజ్యోతి): మ్యాదరిపేట గూడెం రింగ్ రోడ్డులో వెల్గనూర్‌లో పలుచోట్ల రోడ్డులపై గుంతలు పడి వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారని వాటికి మరమర్మతు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వెరబెల్లి రఘునాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్గనూర్‌లో రింగ్‌రోడ్డులో ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను బుధవారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో పూర్తిగా కుంటు పడిందన్నారు. రింగ్‌రోడ్డులో ఈ గుంతలతో ప్రతి నిత్యం ప్రజలు, ప్రయాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాన్నారు. పార్టీ నాయకులు రాజయ్య, సంతోష్, లక్ష్మినారాయణ, తులసీ, సురేష్ పాల్గొన్నారు.

## రాయితీ యూరియా దుర్వినియోగం కావొద్దు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అందిస్తున్న రాయితీ యూరియా పక్కదారి పట్టి దుర్వినియోగం కాకుండా టాస్క్ బృందాలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం యూరియాను అందిస్తుందని, ఇదే అదనుగా నకిలీ యూరియాను తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నా రని, దీని వల్ల రైతులు నష్టపోతారని తెలిపారు. ఈ చర్యలు నివారించేందుకు మండల, డివిజన్, జిల్లా స్థాయి బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. బృందం సభ్యులు తమపరిధిలోని అనుమానిత ఆయార కేంద్రాలు, అనధికార డీఈఎఫ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించాలన్నారు. తనికీ నివేదికను ప్రతి వారం జిల్లా వ్యవసాయాధికారికి సమర్పించాలన్నారు.

# ఎడతెరపిలేని వర్షం..

(5వ పేజీ తరువాయి)

డివిజన్‌లలోని ఓపెన్ కాస్టు గనుల్లో బొగ్గు తవ్వకాలు, ఓబీ మట్టి తొలగింపు పనులు నిలిచిపోయాయి. క్వారీల్లో నీరు నిలిచి పోవడంతో పనులు జరగడం లేదు. భారీ వాహనాలు బురదలో కూరుకు పోయే అవకాశం ఉండటంతో ఒడ్డుపై నిలిపి ఉంచారు. మూడు ఏరియాల్లోని ఇందారం, రామకృష్ణాపూర్, మందమర్రి, గోలేటి, ఖైరిగూడ ఓ సీపీల్లో దాదాపు రూ. 13 కోట్ల విలువైన బొగ్గు ఉత్పత్తితోపాటు, రూ. 4 కోట్ల విలువైన ఓబీ మట్టి వెలికితీత పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.

### ఎల్లంపల్లిలోకి కొనసాగుతున్న వరద....

భారీ వర్షాల కారణంగా గుడిపేట సమీపంలోగల ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 148 మీటర్లు కాగా ప్రస్తుతం 142.99 మీటర్ల ఎత్తు వరకు నీటి మట్టం ఉంది. అలాగే ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలకు గాను సాయంత్రం 8.9289 టీఎంసీల నీరు చేరింది. ఎగువ నుంచి 3275 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి చేరుతుండగా హైద్రాబాద్‌లోని మెట్రోపాలిటన్ వాటర్ స్కీం కోసం 331 క్యూసెక్కులు, ఎన్టీపీసీ అవ సరాలకు మరో 121 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

### నీటి మునిగిన పొలాలు..

దండేపల్లి: మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరినారు ముడు లు నీట మునిగాయి. ఏకదాటిగా కురిసన భారీ వర్షానికి పొలాలు నీట మునుగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నిలిచిన వర్షపు నీటిని రైతులు తొలగిస్తున్నారు.

### వాగు ప్రవాహంలో చిక్కుకున్న ట్రాక్టర్

భీమిని : మండలంలోని చిన్న తిమ్మాపూర్ వద్ద ఉప్పొంగి ప్రవహిస్తున్న ఎర్ర వాగులో మంగళవారం రాత్రి ట్రాక్టర్ చిక్కుకోగా, దానిపైన ప్రయాణిస్తున్న నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు. కన్నెపల్లి మండలం జంగంపల్లికి చెందిన రైతు బోరుకుంట రాజం తన భార్యతో పాటు మరో ఇద్దరు కూలీలతో కలిసి తిమ్మాపూర్‌లో పత్తి చేనుకు ట్రాక్టర్‌పై వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగు ప్రయాణమ య్యారు. అప్పటికే భారీ వర్షం కురియడంతో ఎర్రవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ట్రాక్టర్‌పైన వాగు దాటేందుకు ప్రయత్నించగా మధ్యలోనే ట్రాక్టర్ చిక్కుకొంది. వరద ప్రవాహం పెరుగుతుండటంతో డ్రైవర్ సాయంతో నలుగురు వాగు దాటి ప్రాణాలతో బయటపడ్డారు.

●మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి తంగళ్లపల్లి గ్రామంలోని చాపల భీమయ్య ఇంటి గోడ కూలిపోయింది. తనకు నష్టప రిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు భీమయ్య కోరాడు. భీమిని మండల కేంద్రంలోని గన్నవరం శ్రీనివాస్‌కు చెందిన జ్యువెల్లరీ షాపులో మంగళవారం రాత్రి వర్షం నీరు చేరింది.

**వేమనపల్లి** : మండలంలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో జన జీవనం అస్తవ్యస్థంగా మారింది. కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని మట్టి రోడ్లు బురదమయంగా మారాయి. ముత్తాపూర్ నుంచి వేమనపల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారవడంతో కనీసం ద్విచక్రవాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలతో చామనపల్లి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో చామనపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. వేమనపల్లి సరిహద్దున ప్రవహిస్తున్న ప్రాణహిత నదికి వరద క్రమక్రమంగా పెరుగుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు సూచించారు.

**చెన్నూరు** : మండలంలో బుధవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రాలేదు. కురుస్తున్న వర్షాలకు వాలి పోతున్న పత్తి పంటకు ప్రాణం పోసినట్లు అయ్యిందని రైతులు తెలిపారు.

**నెన్నెల** : మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకండా కురుస్తున్న వానకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. జోరువానకు మెట్‌పల్లి గ్రామానికి చెందిన రత్నం శంకర్‌కు చెందిన ఇళ్లు కూలిపోయింది. అందులో నివసిస్తున్నవారు అప్పటికే పనులకు బయటకు వెల్లడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. తనకు రూ. రెండు లక్షల నష్టం జరిగిందని, పరిహారం అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని బాదితుడు కోరాడు. కోనంపేటలో చాంద్‌పాష, ఇప్ప శంకర్, తైదల జక్కయ్య ఇళ్లల్లోకి వరద నీరు చేరింది. సైడ్ డ్రైన్స్‌లో పూడిక తీయక పోవడంతో నీళ్లన్ని ఇళ్లలోకి చేరుతున్నాయని అక్కడి ప్రజలు తెలిపారు.

**జైపూర్:** మండలంలో బుధవారం భారీ వర్షానికి రిసింది. భారీ వర్షం కారణంగా జైపూర్ రహదారి వాహనదారులు లేక బోసిపోయింది. హోటళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు లేక వెల వెలబోయాయి.

**బెల్లంపల్లి:** మండలంతో పాటు పట్టణంలో బుధవారం ఉదయం నుంచి భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఏకదాటిగా వర్షం కురవడంతో పట్టణంలోని పలు రహదారులు జలమయం అయ్యాయి. దీంతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల నుంచి వచ్చే ఉద్యోగులు వర్షం కారణంగా అసౌకర్యానికి గురయ్యారు.



నెన్నెల మండలంలో భారీ వర్షానికి కుప్పకూలిన పెంకుటిల్లు

## సంక్షిప్త సమాచారం

**మందమర్రిరూరల్** : ఇటీవల ఉపాధి హామీ ఏపీవో రజియా సుల్తానాకు పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం డాక్టరేట్ అందజేయగా బుధవారం ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో పాల్గొన్న మంత్రి వివేక్‌వెంకటస్వామి ఏపీవోను ఘనంగా సన్మానించారు.

●ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు వేతనాలు పెంచాలని కోరుతూ బుధవారం డీఆర్‌డీవో కిషన్‌కు ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఈద లింగయ్య వినతి పత్రం అందించారు.

**చెన్నూరు:** మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన సాదారి రాజలింగు అనే రైతుకు చెందిన ఆవు విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. ఆవు విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరాడు.

**దండేపల్లి:** ఈనెల 9న నిర్వహించే ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదివాసి సేన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. దండేపల్లిలో బుధవారం జరిగిన ఆదివాసి గిరిజన సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు.

●జిల్లా వ్యాప్తంగా ప్రతి మత్స్యకారుల సొసైటీకి కమ్యూనిటి హాల్ భవనం నిర్మించే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని మత్స్య కారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు కోరారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 25న కలెక్టరేట్ ఎదుట మత్స్యకారుల ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.

**తాండూర్** : మండల కేంద్రంలోని 108 వాహనాన్ని జిల్లా ప్రోగ్రాం మేనేజర్, జిల్లా ఇన్‌చార్జి సామ్రాట్ బుధవారం తనిఖీ చేశారు. రిజిష్టర్‌లను పరిశీలించారు.

**మందమర్రిటౌన్:** పట్టణంలోని కేకే 1 సీఎస్పీ దుర్గామాత ఆలయంలో బుధవారం మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశే ఖర్‌లు మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢ మాసం దుర్గామాత బోనాల జాతరలో భాగంగా బోనాలను ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకుని పూజలు చేశారు.



## వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

ఆసిఫాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వచ్చే మూడు రోజులుగా అతి భారీ వర్షాలున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ శేషారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, వినియోగదారులు సొంతగా విద్యుత్‌కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని పేర్కొన్నారు. ప్రమాదకరంగా ఉన్న తీగలను గమనించినట్లయితే వెంటనే విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నంబరు 1912కు తెలిజేయాలని ఎస్ఈ శేషారావు కోరారు.



బెజ్జూరులో ఇంట్లోకి చేరిన వరదనీరు



పెంచికలపేటలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు



చింతలమానేపల్లిలో నీట మునిగిన పంట పొలాలు

# భారీ వర్షం

- ఉప్పొంగిన ఒర్రెలు, వాగులు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- పంట చేలలోకి చేరిన వరద
- ఇళ్లలోకి వర్షం నీరు
- తడిసిపోయిన సామగ్రి



చింతలమానేపల్లిలో వరదనీటి ఉధృతి

బెజ్జూరులో వరదనీటిలో చిక్కుకున్న వ్యక్తిని తీసుకొస్తున్న గ్రామస్థులు

బెజ్జూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బుధవారం ఉదయం నుంచి భారీ వర్షం కురిసింది. బెజ్జూరు మండలంలో జిల్లాలోనే అత్యధికంగా 234.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాగజ్‌నగర్ డివిజన్‌లో భారీ వర్షం కురిసింది. ఆసిఫాబాద్ డివిజన్‌లో మోస్తరు వర్షం పడింది. సుమారు 6 గంటల పాటు కురిసిన భారీ వర్షానికి మండలంలోని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. పంట చేలలోకి భారీగా వర్షపు నీరు చేరింది. కుశ్నపల్లి, సోమిని గ్రామాల మధ్య లో లెవల్ వంతెనలు ఉప్పొంగి ప్రవహించడంతో వాగు అవతల ఉన్న సుమారు 8 గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. గోల్కొండ, ఏటిగూడ మధ్య ప్రధాన రోడ్డుపై కల్వర్టుపై భారీగా వరద నీరు చేరడంతో కొద్ది సేపు రాకపోకలు నిలిచి పోయాయి. భారీ వర్షం కురిసిన కారణంగా గొల్లబాయి చెరువు పరవళ్లు తొక్కుతోంది. మండల కేంద్రం సమీ పంలోని వాగు అవతల ఉన్న శ్మశాన వాటికలో చిక్కుకున్న మతి స్థిమితం లేని వ్యక్తిని కౌటాల సీఐ రమేశ్, తహ సీల్దార్ రామ్మోహన్ ఎస్సై సర్తాజ్ పాషా ఆధ్వర్యంలో గామస్థులు బయటకు తీసుకు వచ్చారు.

**చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి):** మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షం కురిసింది. చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్‌లో 106.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దిందా- కేతిని గ్రామాల మధ్య వాగు ఉప్పొం గడంతో దిందా గ్రామ వాసులకు రాక పోకలు నిలిచి పోయాయి. అలాగే శివపల్లి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది. బాబాసాగర్, నాయకపుగూడ వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండల కేంద్రంలోని పలువరి ఇళ్లలోకి వరద నీరు రావడంతో పంచాయతీ కార్యదర్శి ఆసిఫ్ ఆలీ ఆధ్వర్యంలో వరద నీటిని మళ్లించారు. అలాగే పంట పొలాల్లో, పత్తి చేనులలో, రోడ్లపై వరద నీరు పారుతోంది.

**పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి):** మండలంలో ఏకధాటిగా కురిసిన వర్షానికి పెద్దవాగు, ప్రాణహిత వరద ఉధృతికి మురళీగూడ, జిల్లెడ, కమ్మర్‌గాం గ్రామాల్లో పంట చేనుల్లో నీరు చేరింది. అంతర్గత రోడ్లు బురద మయంగా మారాయి. పలు గ్రామాల్లో రోడ్లపై నుంచి వరద పారడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉచ్చమల్లవాగు, బొక్కివాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

**దహెగాం, (ఆంధ్రజ్యోతి):** మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో ఒర్రెలు, వాగులు, వంకలు పొంగి పొరు తున్నాయి. చెరువులు నిండి జలకళను సంతరించుకున్నాయి. అయినం గ్రామ సమీపంలో లో లెవల్ కల్వరు, బొప్పారం గ్రామానికి వెళ్లే దారిలో ఒర్రె ఉప్పొంగి ప్రవహిస్తోంది. అత్యవసర పరి స్థితుల్లో ఒర్రె దాటి గిరిజనులు రాక పోకలు సాగిస్తున్నారు.

**కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి):** కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు వచ్చింది. చిరువ్యాపారులు దుకాణాలు పెట్ట లేదు. పట్టణ వాసులు అత్యవసరముంటే బయటికి వచ్చారు.

**సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి):** సిర్పూర్(టి)లో ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షం తో ప్రజలు ప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రహీమోద్దీన్, ఎస్సై కమలాకర్, ఎంపీడీఓ సత్యనారాయణలు అన్నారు. ఈ సందర్భంగా వారు ఎప్పటికప్పుడు లోతట్ట ప్రాంతాల పరిస్థితులపై సమీక్షిస్తున్నారు.

**కౌటాల, (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలో 103.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దీంతో వాగులు, ఒర్రెలు పొంగి పోర్లుతున్నాయి. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు బురద మయం కాగా పంట చేనులలో వరద నీరు చేరింది. ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచించారు.



పెంచికలపేటలో పంట పొలాల్లో నిలిచిన వరదనీరు



దహెగాంలో బొప్పారం వాగు దాటుతున్న గ్రామస్థులు



కౌటాల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిలిచిన వరదనీరు

## గురుకులంలో బోనాలు

ఆసిఫాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని పీటీజీ గురుకుల పాఠశాలలో బుధవారం బోనాలు, అకాడి పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనం వండి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అమ్మవార్లకు స్వాగతం పలుకుతూ సాగిన ఉత్సాహంతో గురుకులంలో కొత్త సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణాచారి, మాన్కు, సత్యనారాయణ, తీరోజ, రోశిత, విజయ, తిరుపతి, మనోహర్, రాము, శాలిని, అఖిల, వేణు, కార్తీక్, గంగప్రసాద్, సచిందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి

కాగజ్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గురువారం తహసిల్దార్ మధూకర్‌కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైద్య శాంతికుమారి, జాడి కేశవ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు ప్రభుత్వం వెంటనేప పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు ప్రీతి, సురేందర్, అంజయ్య, శ్రీధర్, ప్రేంసాగర్, రవీందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి):** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలని బుధవారం తహసీల్దార్ కార్యాల యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో భాస్కర్, నాందేవ్, హరీష్, గణేష్, మహేష్, మారుబాయి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రియాజ్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సర్వీసు, ఆర్థికమైన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, హేమంత్, కిరణ్, రవికుమార్, తిరుపతి, కిషన్, బాదిరావు, సంతోష్, రవి, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

దహెగాం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ దనుంజయ్, నాయకులు ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు

## దరఖాస్తుల ఆహ్వానం

వాంకిడి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిపై కుక్, అటెండర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో శివచరణ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 28 లోగా కేజీబీవీలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

## ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

కెరమెరి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మండల కేంద్రంలోని హకా రైతు సేవా కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంకు అందాల్సిన ఎరువులను అధిక ధరలకు విక్రయించి ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే ఆ షాపు నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం షాపు స్టాక్ రిజిస్టర్, గోదాంలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని బీసీ బాలురు హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో అంజద్‌పాషా, తహసీల్దార్ భూమేశ్వర్, ప్రత్యేకాధికారి వెంకట్, ఏఓ యుగేందర్, వార్డెన్ ప్రేందాస్ ఉన్నారు

## ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కెరమెరి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి తనిఖీ చేశారు. గ్రామస్థులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోడీ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రం బోధించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఈవో ప్రకాష్, తహసీల్దార్ భూమే శ్వర్, వార్డెన్ ప్రేందాస్ తదితరులు ఉన్నారు.

## గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

కెరమెరి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రలో కొంత కాలంగా అనుమతులు లేకుండా బబ్లూ అనే వ్యక్తి గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం దాడి చేసి 50 గ్యాస్ సిలిండర్లను స్వాధీన పర్చుకున్నారు. సిలిండర్లను భారత్ గ్యాస్ గోదాంకు తరలించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు.

## గ్రామాలను తెలంగాణలో కొనసాగించాలి

కెరమెరి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు ఉన్న వివాదస్పద గ్రామాలు తెలంగాణలోనే కొనసాగించలని కోరుతూ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం బుధవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. భౌగోళికంగా 14 గ్రామాలు తెలంగాణకు చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జిరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిక

కాగజ్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ సభ్యుడు, బెజ్జూరుకు చెందిన నాయకుడు అర్షద్ హుస్సేన్‌తో పాటు మాజీ ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్ గురువారం హైదరాబాద్ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్‌ఎస్ రాష్ట నాయకుడు ప్రవీణ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సిర్పూరు నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, పట్టణ అధ్యక్షుడు ముస్తాఫీజ్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ హయాంలోనే టైగర్ రిజర్వు ప్రతిపాదనలు

కాగజ్‌నగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): టైగర్ రిజర్వు ప్రతిపాదనలు బీఆర్‌ఎస్ హయాంలోనే జరిగాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జీవో49ని రద్దు చేసిందని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జీవో అమలు జరిగితే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని ప్రజలకు స్పష్టమైన హామీ ఇస్తున్నానని చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ ఆదివాసీల హక్కులను కాలరాసేందుకు గతంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం, బీజేపీ ప్రభుత్వం కలిసి నేషనల్ టైగర్ జోన్‌కు ప్రతిపాదనలు చేశాయని అన్నారు. ఈ ప్రతిపాదనల్లో కూడా బీఆర్‌ఎస్ నాయకుల సంతకాలు కూడా ఉన్నాయని సాక్ష్యాలను కూడా చూపారు. ఈ జీవో రద్దు చేయాలని ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. మాజీ ఎంపీ సోయం బాపురావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆదివాసీలను మోసగించా లనే కుట్రలు మానుకోవాలని తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ప్రజాప్రతినిధుల కృషితోనే జీవో 49 రద్దయిందని తెలిపారు. సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్‌తో పాటు మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దండే విఠల్

# గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం



మాట్లాడుతున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వర్‌రావు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీని గ్రామాల్లో బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పని చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం మండల కార్యవర్గ సమావేశాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులు గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కేంద్రం అమలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీగా గెలిపించు కోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ యాదవ్, ప్రహ్లాద్, వెంకన్న, జయరాజ్, ప్రభాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ విద్యార్థికి ఉద్యోగుల చేయూత

సిర్పూర్(యు), జూలై 23 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో బుధవారం పుల్లార గ్రామ పంచాయతీ పరిదిలోని తుమ్మగూడ గ్రామానికి చెందిన కృష్ణకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆర్థిక సహాయం అందజేశారు. కృష్ణకు గత ఏడాది కర్ణాటక రాష్ట్రంలోని రాయ్‌చూర్ ఐఐటీలో సీటు పొందాడు. రెండో సంవత్సరం చదివేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సిర్పూర్(యు), జైనూర్, లింగాపూర్ మండలాలకు చేందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు కృష్ణకు 35,000 రూపాయిలు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో రాజ్‌గోండ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనక దేంవెందర్, డివిజన్ అధ్యక్షుడు కనక బుచ్చిరాం,మహగాం ఎస్ఆర్పీ మండాడి గాగ్రు, ఉపాధ్యాయులు ఆడ జంగు, మడావి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గెడం జగ్జీవన్, ఉర్వేత మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ఆస్తులు జప్తు

- భూ పరిహారం చెల్లింపులో జాప్యంపై ఆసిఫాబాద్ సివిల్ కోర్టు తీర్పు



ఆర్డీవో కార్యాలయ ఆస్తులను తరలిస్తున్న కోర్టు సిబ్బంది

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం జిల్లా ఆసిఫాబాద్ ఆర్డీవో కార్యాలయ ఆస్తుల జప్తునకు ఆసిఫాబాద్ సివిల్ కోర్టు న్యాయమూర్తి యువరాజ ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం కోర్టు సిబ్బంది కార్యాలయంలోని సామగ్రిని కోర్టుకు తరలించారు. వాంకిడి మండలం బంబార పరిధిలోని పెవుట గ్రామ శివారులో 2012లో చెరువు నిర్మాణం చేపట్టి కాలువలను నిర్మించారు. చెరువు నిర్మాణంతో 13 మంది రైతులకు సంబంధించిన 70 ఎకరాల భూమిని సేకరించారు. అప్పట్లో ప్రభుత్వం ఎకరానికి రూ. 80 వేల చొప్పున నష్టపరిహారంగా చెల్లించింది. దీంతో రైతులు ప్రభుత్వం తమ భూములకు తక్కువ పరిహారం చెల్లించిందని 2013లో ఆసిఫాబాద్ సివిల్ కోర్టును ఆశ్ర యించారు. వాదనలు విన్న కోర్టు 2020లో 13 మంది బాధిత రైతులకు రూ. 2,24,58,137 చెల్లించాలని సివిల్ కోర్టు తీర్పునిచ్చింది. రైతులకు పరిహారం చెల్లింపు విష యంలో ప్రభుత్వం జాప్యం చేయడంతో ఆర్డీవో కార్యాలయ ఆస్తులు జప్తు చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బుధవారం కోర్టు సిబ్బంది ఆర్డీవో కార్యాలయంలోని సామగ్రిని జప్తు చేశారు.